శుద్ధమైన నీటిని అందించాలి

- నాణ్యతను నిరంతరం పరీక్షించాలి
- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

ప్లాంట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, మార్చి 17 : జిల్లాలో నీటి నాణ్యతను నిరంతరం పరీక్షించి, శుద్ధమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీలో ఏర్పాటు చేసిన జిల్లా గ్రామీణ నీటి విశ్లేషణ, ప్రయోగశాలను కలెక్టర్ ప్రారంభించారు. ల్యాబ్, మైక్రో బయోలజీ ల్యాబ్, ట్రైట్రేషన్ ప్రాసెస్, కెమికల్ అనాలిసిస్ తదితర విభాగాలను పరిశీలించారు. నీటి నాణ్యతను విశ్లేషించే విధానం, నీటిలో హానికరమైన సూక్ష్మజీవులు, రసాయనాల స్థాయిని గుర్తించేందుకు అందుబాటులో ఉన్న పరికరాల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు జిల్లా స్థాయి నీటి నాణ్యత ప్రయోగశాలను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ ల్యాబ్ ద్వారా తాగునీటి నమూనాలను శాస్త్రీయంగా విశ్లేషించి రసాయనాలు, సూక్ష్మజీవుల కాలుష్య స్థాయిని గుర్తించనున్నారు. గ్రామస్థాయిలో బోరు బావులు, ఓపెన్‌బోర్లు, చేతిపంపులు, పబ్లిక్ వాటర్ సప్లయ్, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను నిరంతరం పరీక్షించనున్నట్లు వెల్లడించారు. అంతకుముందు ఐడీవోసీ కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన తాగునీటి ప్లాంట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. సౌకర్యాన్ని కలెక్టర్ ప్రారంభించారు.కార్యాల యాన్ని సందర్శించే ప్రజలు,ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యే వారి కోసం ఈ తాగునీటి ప్లాంటు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాస్ రావు, డీపీవో నాగేంద్రం, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, ల్యాబ్ ఇన్‌చార్జి రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణికి 30దరఖాస్తులు..

ప్రజావాణికి 30దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని ఆదేశించారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

గద్వాల టౌన్, మార్చి 17 : వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ బీఎం సంతోష్ సూచించారు. కలెక్టరేట్‌లోని ఐడీవోసీ సమావేశపు హాల్‌లో సోమవారం వడదెబ్బ సోకకుండా నివారణ జాగ్రత్తలు సూచించే పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు, ఇన్‌చార్జి డీ ఎంహెచ్‌వో డాక్టర్ సిద్దప్ప, ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్యా కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ మాజీ చైర్మన్‌కు పరామర్శ

బోలమోని లక్ష్మయ్యను పరామర్శిస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 17 : గ్రంథాలయ జిల్లా మాజీ చైర్మన్ బోలమోని లక్ష్మయ్యను సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆయన ఇంటికెళ్లి పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మనో ధైర్యంగా ఉండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, రమేశ్‌గౌడ్, అశోక్, బండారు కృష్ణ, డానియేలు, రహీం, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్‌రెడ్డి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి..

బాధ్యతగా పనిచేసి పదవులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో అయ్యప్ప స్వామి దేవాలయ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడిగా ముత్తుకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా చీర్ల కృష్ణసాగర్ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ఆశోక్, లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రాము, సుబ్బు, జోహెబ్ హుస్సేన్ ఉన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

చెక్కు అందజేస్తున్న హనుమంతునాయుడు

ధరూరు, మార్చి 17 : కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని జాంపల్లికి చెందిన జంపిరెడ్డి(జంపన్న) కుటుంబానికి పార్టీ సభ్యత్వం నుంచి మంజూరైన ప్రమాద బీమా చెక్కును వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అందజేశారు. ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో జంపిరెడ్డి మృతిచెందగా, రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును మృతుడు భార్య పద్మమ్మకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్‌నాయుడు, అబ్రహాం, మోనేశ్, నూర్‌పాషా, శేఖర్, శ్రీరాములు, రాజు, రామునా యాదు, తిరుమలేశ్, రవీందర్, రవి, శివ, రాజు, ముని, రాముడు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలి

బీఆర్ఎస్వీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పల్లయ్య

గద్వాల, మార్చి 17 : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మొత్తం వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్వీ క్యాలెండర్‌ను విద్యార్థి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రావడానికి అడ్డమైన హామీలిచ్చి నిరుద్యోగులు, విద్యార్థులను మోసం చేసి గద్దెనెక్కడన్నారు. ఏడాదికి 2లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి ఏడాదిన్నరలో కేవలం 12వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని మండిపడ్డారు. విద్యాభరోసా కార్డు ద్వారా రూ.5 లక్షలు ఇస్తానని చెప్పి ఊసే ఎత్తడం లేదన్నారు. గురుకులాల్లో కలుషిత ఆహారం తిని 83మంది కి పైగా విద్యార్థులు మరణించారన్నారు. చనిపోయిన ప్రతి విద్యార్థికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మాజ్, వీరేశ్, మాదవ్, మహేశ్, నట రాజన్, భరత్ పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

గద్వాల, మార్చి 17 : గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వడం తోపాటు ప్రతి నెలా 5వ తేదీలోగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు రాముడు, కేశన్న, నర్సింహులు, భాస్కర్ మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు తక్కువ వేతనాలు ఇస్తున్నారన్నారు. నెలల తరబడి జీతాలు పెండింగ్‌లో ఉండడం వల్ల అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొన్నదని మండిపడ్డారు. 1936 చట్టం ప్రకారం ప్రతి నెలా 5వ తేదీలోగా జీతాలు ఇవ్వాలన్నారు. ఏడాదికి మూడు జతల యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనె ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రజావాణిలో అధికారులకు అందజేశారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్మికులు వెంకటమ్మ, అనంతమ్మ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ సంస్కరణలను వ్యతిరేకించాలి

వనపర్తి టౌన్, మార్చి 17 : కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూ జీ) నూతన సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, హక్కులు, స్వయంప్రతిపత్తిని కాలరాయడమేనని పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 26న పాలమూరు యూనివర్సిటీలో నిర్వహించే సదస్సు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సాయికృష్ణ, కమిటీ సభ్యులు రాకేశ్, ప్రవీణ్, బీచుపల్లి, కార్తీక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్
కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ।। 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కొనుగోళ్లతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రశీదు తప్పనిసరి తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి మిథున్ తేజ

అలంపూర్, మార్చి 17: మార్కెట్‌లో ఖరీదు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సివిల్ కోర్టు జడ్జి మిథున్ తేజ అన్నారు. మార్చి 15న ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కోర్టు ఆవరణలో కక్షిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. ప్రతి వస్తువు కొనుగోలుపై రశీదు పొందినప్పుడు దాంతో మనకు ఏదైనా నష్టం జరిగినా, సరిగ్గా పనిచేయక పోయినా, కొన్ని సందర్భాల్లో మనం తగిన పరిహారం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్‌కుమార్, న్యాయవాదులు నాగరాజు యాదవ్, శ్రీనివాసులు, యాకోబు, తిరుమలేశ్, నాగయ్య పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఎస్పీ ప్రోత్సాహం

వనపర్తి టౌన్, మార్చి 17 : ఖిల్లా ఘణపురం మండలం మల్కిమియాన్‌పల్లి గ్రామ పరిధిలోని దేవరబండ తండాకు చెందిన జరుపుల అశోక్ గత నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడంతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల పోటీలకు దూరంగా ఉన్న విషయం తెలుసుకున్న ఎస్పీ రావుల గిరిధర్ సోమవారం కార్యాలయానికి పిలిపించుకొని రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేసి ప్రోత్సహించారు.

చట్టబద్ధత కల్పించాలి

గద్వాల రూరల్, మార్చి 17 : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలని వారం రోజులుగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌మార్గ్‌లో చేపట్టిన నిరసన దీక్షకు సోమవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30ఏండ్లుగా ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మోనేశ్, నూర్‌పాషా, శేఖర్ నాయుడు, శ్రీరాములు, బీచుపల్లి, రాజు, రాము నాయుడు, తిరుమలేశ్, మునిమోర్య, రవి, శివ, రాజు, గట్టు రాముడు తదితరులు పాల్గొన్నారు.

వర్గపోరుతో నడిగడ్డ అభివృద్ధి శూన్యం

గద్వాల అర్బన్, మార్చి 17 : నడిగడ్డ ప్రాంతాన్ని వర్గపోరుతో అభివృద్ధి లేకుండా చేస్తున్నారని ఎన్‌హెచ్ఎస్ జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్‌హెచ్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ నడిగడ్డలో కాంగ్రెస్ పార్టీలోని వర్గపోరుతో అభివృద్ధి కుంటుపడుతున్నదన్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. .

రవాణా రంగాన్ని రక్షించుకోవాలి

అలంపూర్ చౌరస్తా, మార్చి 17: రవాణా రంగాన్ని రక్షించుకోవడానికి ఈ నెల 24న జరిగే చలో పార్లమెంట్ జయప్రదం చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మాషపోగు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో ఆటో కార్మికులతో కలిసి చలో పార్లమెంట్ కరపత్రాలు విడుదల చేశారు.కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఈ నెల 24న చలో పార్లమెంట్‌కి పిలుపునిస్తున్నామన్నారు.

తప్పిపోయిన ఫోన్లు అప్పగింత

ధరూరు, మార్చి 17 : తప్పిపోయిన ఫోన్లను తిరిగి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై శ్రీహరి తెలిపారు. మండలానికి నలుగురు ఫోన్లు పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోన్లకు రికవరీ చేసి బాధితులకు సోమవారం అప్పగించినట్లు వెల్లడించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ధరూరు, మార్చి 17 : విద్యార్థులకు పదో తరగతి ఎంతో ప్రాముఖ్యమని, ఇష్టంతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని ఎంఈవో రవీంద్ర బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌వో పుష్పలత పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి

అయిజ, మార్చి 17: పట్టణంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ సంతోష్‌ను స్థానిక అఖిలపక్ష కమిటీ నాయకులు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో ప్రస్తుతం ఉన్న అంబేద్కర్ విగ్రహ స్థానంలో కొత్త విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని నాయకులు కోరారు.

ప్రభుత్వ కార్యాలయాలపై అవగాహన

మానవపాడు, మార్చి17: ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. సోమవారం జల్లాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

వనపర్తి టౌన్, మార్చి 17 : ప్రజావాణి ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో రెవెన్యూ అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ యాదయ్య, ఆర్డీవో సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణికి 43 ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు.

పరికరాలు పంపిణీ..

పత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అన్ని రకాలుగా శిక్షణ, సహకారం అందించి సాధారణ పిల్లలకు సమానంగా తీర్చిదిద్దడమే భవిత కేంద్రం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కేడీఆర్ నగర్‌లోని భవిత కేంద్రంలో విద్యా శాఖ, సమగ్ర శిక్షా, అలింకో సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉచితంగా ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, క్లచర్స్, వినికిడి పరికరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, భవిత కేంద్రం అధికారి యగంధర్, మండల విద్యాధికారి మద్దిలేటి, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయించుకోకపోతే ఇబ్బందులు

అనుమతి లేని, అనధికార లే అవుట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోకపోతే ఇబ్బందులు తప్పవని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఎల్ఆర్ఎస్ పేమెంట్ల ఆంశంపై మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీల పరిధిలో లేని, అనధికార లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలు సాధ్యం

- వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

అమరచింత, మార్చి 17 : ఉపాధ్యాయులు నేర్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా వినడంతోపాటు క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలవాలని ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. సోమవారం అమరచింత జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో కష్టాలకోర్చి మిమ్మల్ని చదివిస్తున్న తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణవేణమ్మ, ఆత్మకూర్ సీఐ శివకుమార్, అమరచింత, ఆత్మకూర్ ఎస్సైలు సురేశ్, నరేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, అనురాధ, రవికుమార్, అగ్రిప్ప ఉన్నారు.

బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి

- ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, మార్చి 17 : ప్రతి ఫిర్యాదుపై పోలీస్ శాఖ స్పందిస్తుందని ఎస్పీ తోట శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్‌శాఖ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 10 ఫిర్యాదులు రాగా, ఎస్పీ స్వీకరించారు. బాధితుల సమస్యలను తెలుసుకొని ఆయా పోలీస్‌స్టేషన్ అధికారులకు పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. అలాగే డీఎస్పీ మొగిలయ్య ఆధ్వర్యంలో గద్వాల, అలంపూర్, శాంతినగర్ సీఐలతో బాధితులకు సంబంధించి సమస్యలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో సీఐలు శ్రీను, రవి బాబు, టాటా బాబు తదితరులు ఉన్నారు.

ఆర్థికసహాయం అందజేత

పాన్‌గల్, మార్చి 17 : మండల కేంద్రానికి చెందిన సంగన మోని కృష్ణయ్య(70) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు వెంకటయ్యనాయుడు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

పాన్‌గల్, మార్చి 17 : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ట్రైసైకిళ్లు, రోలేటర్ ఉపకరణాలను బ్రెయిలిస్టిక్ కోఆర్డినేటర్ నెహ్రూనాయక్ వివిధ పాఠశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు కీర్తి సాయి, వినయ్‌రెడ్డి, అరుణ్‌కు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఐఆర్పీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, మార్చి 17 : నిరుద్యోగ బీసీ యువతీ, యువకుల కోసం రాష్ట్ర రవాణా సంస్థ హైదరాబాద్‌లోని హకీంపేటలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఇందిర సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. హెవీ మోటర్ వాహనం, తేలికపాటి మోటర్ వాహనంలో శిక్షణను 38రోజులపాటు 304 గంటల్లో శిక్షణ పూర్తి అవుతుందని, ఉచిత భోజనం, ఉచిత సౌకర్యంతో పాటు ఇతర అలవెన్స్‌లో అందించబడతాయన్నారు. 18-45 సంవత్సరాలలోపు వారు దరఖాస్తులను సమీకృత కార్యాలయంలో 109 రూంనం బర్‌లో అందజేయాలన్నారు. చెప్పారు. ఈ నెల 15 నుంచి 31 వరకు అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు విని యోగించుకోవాలని ఆమె సూచించారు.

అనాథలకు ఆర్థికసాయం

మల్దకల్, మార్చి 17 : మండలంలోని చర్లగార్లపాడులో కుమ్మరి వీరేశ్(35), అతడి భార్య భారతి(30) రెండు నెలల కిందట మరణించారు. కాగా వీరికి నందకిశోర్, గణేశ్, వైష్ణవి ముగ్గురు సంతానం. తల్లిదండ్రులు చనిపోవడంతో చిన్నారులు అనాథలుగా మిగిలిపోయారు. దీంతో చిన్నారులకు పలువురు అండగా నిలుస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన పలువురు రూ.56వేల నగదుతోపాటు 50కేజీల బియ్యాన్ని అందజేశారు.

ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించాలి

వడ్డేపల్లి, మార్చి 17: మున్సిపాలిటీలోని శాంతినగర్‌లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాలుగు మండలాల విద్యార్థులకు అందుబాటులో ఉందని, తమ విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కశాశాలలోనే చేర్పించాలని కోరుతూ.. కరపత్రాలను ప్రిన్సిపాల్ రామా ఓబులేశ్ ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. విశ్వవిద్యాలయ పరిధిలో ప్రత్యేక గుర్తింపు పొందిందని ప్రిన్సిపాల్ అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, ఏడుకొండలు, జీవ జయరాజ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

కొత్తకోట, మార్చి 17 : కొత్తకోట మండలంలో ఎస్సై ఆనంద్, ట్రాఫిక్ ఎస్సై సురేందర్ సోమవారం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ చేపట్టారు. 25మందిని అదుపులోకి తీసుకొని వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు లేఖలు

పెబ్బేరు, మార్చి 17 : పెబ్బేరు మండలం యాపర్లలో విద్యార్థుల చదువుకు తల్లిదండ్రులు కూడా బాధ్యతతో సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ ఉపాధ్యాయులు వారికి సోమవారం లేఖలు అందజేశారు. జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శంకర్ గౌడ్ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల ఇండ్ల వద్దకెళ్లి పలు సూచనలు చేశారు. చదువుకొనేందుకు ఇంటి వద్ద విద్యార్థులకు ప్రశాంత వాతావరణం కల్పించాలని, చదువుతున్నప్పుడు టీవీలు పెట్టడం, సెల్‌ఫోన్లు మాట్లాడటం చేయరాదని కోరారు. ఈ మేరకు రూపొందించిన లేఖలను విద్యార్థుల తల్లిదండ్రులకు పంపిణీ చేశారు.

శతాధిక వృద్ధుడు మృతి

ఆశన్న (ఫైల్)

మదనాపురం, మార్చి 17 మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన గుజ్జుల ఆశన్న(103) శతాధిక వృద్ధుడు సోమవారం మృతిచెందాడు. నర్సింగా పుత్రుం మొట్ట మొదటి గ్రామ పంచాయతీలో వార్డు సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై మూడు పర్యాయాలు కొనసాగారు. ఈయన మృతికి కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

అలంపూర్ చౌరస్తా, మార్చి 17: మండలంలోని పుల్లూరు శివారులో టోలోప్లాజా సమీపంలో మొక్కజొన్న పొలంలో కర్నూల్‌కు చెందిన కొందరు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పోలీసులు సోమవారం దాడులు చేశారు. కర్నూల్‌కు చెందిన సుధాకర్, షేక్ అబ్దుల్లా, కిరణ్‌కుమార్, శివ ప్రసాద్, సురేశ్ కుమార్ నుంచి రూ.60,180 నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్ తెపారు.

క్షయరహితంగా తీర్చిదిద్దుదాం

పాన్‌గల్, మార్చి 17 : పాన్‌గల్ మండలాన్ని క్షయర హితంగా తీర్చిదిద్దుదామని డాక్టర్ చంద్ర శేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని చింతకుంటలో టీబీ నిర్మూలన 100 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రామయ్య, సతీష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- బడ్జెట్‌లో ఫిక్స్‌డ్ వేతనం ప్రవేశపెట్టాలి
- తాసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన

వనపర్తి టౌన్, మార్చి 17 : ఆశ వర్కర్లకు పిక్స్‌డ్ వేతనం రూ.18వ